www.prajasakti.com
ప్రజాశక్తి
5
సోమవారం 18 మార్చి 2024
తిరుపతి



ప్రశాంతంగా ముగిసిన ఏపీపీఎస్సీ గ్రూప్-1 పరీక్షలు

ప్రజాశక్తి- తిరుపతి టౌన్: జిల్లాలో ఆదివారం నిర్వహించిన ఏపీపీఎస్సీ గ్రూప్-1 పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయని జిల్లా రెవెన్యూ అధికారి పెంచల కిషోర్ పేర్కొన్నారు. తిరుపతి జిల్లాలో జరిగిన గ్రూప్-1 పరీక్షలకు 9,377 మంది అభ్యర్థులకు గాను ఉదయం పేపర్ -1కు 6037 మంది హాజర్వగా 64.38 శాతం, మధ్యాహ్నం పేపర్ -2కు 5986 మంది హాజర్వగా 63.84 శాతంగా ఉందని తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద తాగునీరు, మెడికల్ క్యాంపు ఏర్పాటుతో అన్ని చర్యలు చేపట్టామని తెలిపారు.

అడ్డంగా దొరికినా చర్యలేవీ..?

- టౌన్ ప్లానింగ్ విభాగంలో మితిమీరుతున్న అధికారులు ఆగడాలు
- కమిషనర్‌ను తప్పుదోవ పట్టించిన తీరు

ప్రజాశక్తి- తిరుపతి టౌన్

సహజంగా రాజకీయ నాయకులు ప్రజలను తప్పుదోవ పట్టిస్తుంటారు... ఇక్కడ తిరుపతి మున్సిపాలిటీలో మాత్రం టౌన్ ప్లానింగ్ అధికారులు కమిషనర్ అదితి సింగ్‌ను తప్పుదోవ పట్టించారు. టౌన్ ప్లానింగ్ అధికారులు ఒక ఐఏఎస్ ఆఫీసర్ తప్పుదోవ పట్టించడం ఇదేమి కొత్త కాదు.. గతంలో కూడా ఇక్కడ పనిచేసిన ఐఏఎస్ అధికారులు, కమిషనర్లను తప్పుదోవ పట్టించిన సంఘటనలు ఉన్నాయి.

కమిషనర్ అదితి సింగ్ గత కొన్ని నెలలుగా తిరుపతి ఎన్నికల నిర్వహణపై దృష్టి కేంద్రీకరించారు. ఆమె ఇతర పనులు చూడడానికి సమయం లేకపోవడంతో టౌన్ ప్లానింగ్ అధికారుల ఇష్టారాజ్యంగా మారిపోయింది. కమిషనర్ దృష్టి పెట్టకపోవడమే అలుసుగా తీసుకొని లక్షలాది రూపాయలు అక్రమ కట్టడాల నుంచి వసూలు చేశారని ఆరోపణలు నగరపాలక సంస్థలు గుసగుసలాడుతున్నాయి. అధికారులు ప్రజలను మభ్య పెట్టడం ఒకే ఎత్తు అయితే ఇక్కడ ఐఏఎస్ అధికారిగా ఉన్న కమిషనర్ను మభ్య పెట్టడం మరో ఎత్తుగా మారింది. టౌన్ ప్లానింగ్ అధికారులు ఏ విధంగా తయారయ్యారో దీన్ని బట్టి అర్థమవుతుంది.

ఇక్కడ మీరు చూస్తున్నది సుబ్బారెడ్డినగర్‌లోని ఓ ఇంటిని గత బుధవారం సాయంత్రం నగరపాలక అధికారులు కూల్చుతున్న దృశ్యం. పట్టణ ప్రణాళిక సిబ్బంది, ప్రణాళిక కార్యదర్శుల సమక్షంలో దాదాపుగా పూర్తయిన నిర్మాణాన్ని ఆకస్మికంగా కూల్చేందుకు రావడంతో ఇంటి యజమానురాలి రోదనలు మిన్నంటాయి. నగరపాలిక ఇచ్చిన ఇంటి నంబరు, భవననిర్మాణ ప్రాథమిక అనుమతులు, పన్ను చెల్లిస్తున్నా భవనం అనధికారమంటూ కమిషనర్ ఆదేశాలతో కూల్చుతున్నట్లు అధికారులు తెలిపారు.

ఈ ఘటనల్ని పరిశీలిస్తే నగరపాలక సంస్థ మరీ ఏ స్థాయికి చేరిందో అర్థమవుతుంది. ఓ భవనానికి అసలు అనుమతే లేకపోయినప్పటికీ దాని జోలికెళ్లని అధికారులు సిబ్బంది.. నిర్మాణం పూర్తి అయిన భవనన్ని కూల్చేందుకు సిద్ధం కావడంపై పలు విమర్శలు వ్యక్తమవుతున్నాయి. నగరంలో వివాధాలు లేని భూములు అరుదు... ఓ మోస్తరు నిర్మాణం అయితే అధికారులు (దొడ్డివారి) సహకారం, న్యాయస్థానం ఉత్తర్వులు కచ్చితంగా ఉండాల్సిందే. ఈక్రమంలో కొందరు అధికారులు అనధికారిక కట్టడాల వ్యవహారంలో తిరకాసులు సృష్టించి పబ్బం గడుపుతున్నారు. ఇది ఇలా ఉండగా సుబ్బారెడ్డినగర్‌లో కూల్చిన నిర్మాణానికి కమిషనర్ ఇచ్చిన ఉత్తర్వులకు టౌన్‌ప్లానింగ్ అధికారులు పంపిన బట్వాడకు తేడా ఉండడంతో బాధితులు కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. కమిషనర్ టౌన్‌ప్లానింగ్ అధికారులు పిలిపించి విచారించారు కమిషనర్ ఇచ్చిన ఉత్తర్వుల తేదీ టౌన్ ప్లానింగ్ అధికారులు బాధితులు పంపిన బట్వాడా తేదీ తేడా ఉండడంతో వారిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఘటనకు సంబంధించి ఎవరిపై చర్యలు తీసుకోవాలని కమిషనర్ టౌన్‌ప్లానింగ్ అధికారులను ప్రశ్నించారు. దీంతో టౌన్‌ప్లానింగ్ అధికారులు తలవంచుకొని నిల్చుకోవడం జరిగింది. దీంతో కమిషనర్ తప్పుదోవ పట్టించినట్ల అయింది .కమిషనర్ ఆర్డర్ పై కోర్టును ఆశ్రయిస్తామని బాధితులు అంటున్నారు.

అనధికార కట్టడాలపై ఇలా...

అనధికారిక కట్టడాలకు సంబంధించి రెండు పర్యాయాలు, తాఖీదులు జారీ చేసిన తరువాత సంతృప్తికరమైన సమాధానం లభించకపోతే భవనాల కూల్చివేతకు ఉత్తర్వులు జారీ అవుతాయి. అయితే తాఖీదులకు సంబంధించి జారీచేసే తేదీలు, వాటిని బట్వాడా చేసే తేదీలకు చాలా వ్యత్యాసం ఉంటోంది. వారంరోజుల్లో సమాధానం ఇవ్వాలని ఆదేశిస్తూ కమిషనర్ గతనెల ఒకటిన జారీ చేసినట్లు అధికారుల దస్త్రాల్లో ఉండగా.. అదేనెల 29న తపాలా కార్యాలయంలో పోస్టు చేయడం, తద్వారా సమాధానం లేని కారణంగా భవనాన్ని కూల్చివేస్తున్నట్లు కమిషనర్ నుంచి ఆదేశాలు పొందడం వంటి తిరకాసుల్లో అధికారులు ఆరితేరినట్లు రుజువులున్నాయి. కొందరు అధికారపార్టీ నాయకులు సైతం క్షేత్రస్థాయిలో ఉన్న ప్రణాళిక కార్యదర్శుల వ్యవహారశైలిపై ఉన్నతాధికారులకు ఫిర్యాదులు చేసినా వారి తీరులో మార్పు కనిపించకపోవడం విశేషం. ఇటీవలే ఓ భవనం ముందు నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన మెట్లను తొలగించేస్తామని టెదిరించి రూ.3లక్షలు తీసుకున్న వ్యవహారంపై నగరపాలిక కార్యాలయంలో చర్చ జరుగుతోంది. కొత్తగా వచ్చిన కమిషనర్ పూర్తిగా ఎన్నికల విధులకే పరిమితం కావడంతో నగరంలో అక్రమ భవనాలకు మంచిరోజులు వచ్చాయని చర్చ సాగుతోంది..

కూల్చవద్దని వేడుకుంటున్న బాధితురాలు

సుబ్బారెడ్డినగర్‌లో నిర్మించిన ఇళ్లను కులగోడుతున్న టౌన్‌ప్లానింగ్ అధికారులు

ఫిర్యాదు చేస్తే చర్యలు తీసుకున్నాం..

సుబ్బారెడ్డి నగర్‌లోని ఓ నిర్మాణంపై ఫిర్యాదు రావడంతోనే కూల్చివేయడం జరిగిందని, ఎక్కడ కమిషనర్‌ను తప్పుదోవ పట్టించేలేదని తిరుపతి నగరపాలక సంస్థ డిప్యూటీ సిటీ ప్లానర్ శ్రీనివాసులు రెడ్డి ప్రజాశక్తికి తెలిపారు.

ఏపీపీఎస్సీ పరీక్షా కేంద్రాల వద్ద

పటిష్ట పోలీస్ బందోబస్తు

144 సెక్షన్ అమలు

పరీక్షా కేంద్రాలను పరిశీలిస్తున్న ఎస్పీ కృష్ణకాంత్ పటేల్

ప్రజాశక్తి- తిరుపతి సిటీ: ఏపీపీఎస్సీ పరీక్ష కేంద్రాల వద్ద పోలీసులు భారీస్థాయిలో బందోబస్తు ఏర్పాటు చేసి, 144 సెక్షన్‌లో అమలు చేశారు. తిరుపతి జిల్లా ఎస్పీ కృష్ణకాంత్ పటేల్, ఆదివారం గ్రూప్-1 ప్రధాన పరీక్షలు జరుగు కేంద్రాన్ని తనిఖీ చేసి భద్రతపరమైన ఏర్పాట్లను పరిశీలించారు. గ్రూప్-1 ప్రధాన పరీక్షలు రాసేందుకు పలు జిల్లాలకు సంబంధించిన మొత్తం 9377 అభ్యర్థులకు గాను 6037 అభ్యర్థులు హాజరు కాగా 3340 అభ్యర్థులు గైర్హాజరు అయ్యారు. ఈ కేంద్రంలో పరీక్షలు జరుగుతున్న నేపథ్యంలో భద్రతపరమైన అంశాలపై పరిశీలించి, దానికనుగుణంగా విధి నిర్వహణలో ఉన్న పోలీస్, విద్యాశాఖ అధికారులకు భద్రతా పరమైన అంశాలపై ఎస్పి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తిరుపతిలో పలు జిల్లాలకు కలిపి పరీక్షా కేంద్రాల్లో అభ్యర్థులు పరీక్షలు రాస్తున్నారని తెలిపారు. పరీక్షల కేంద్రాల వద్ద అవసరమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. పరీక్షా కేంద్రాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసామన్నారు. అన్ని పరీక్ష కేంద్రాలలో అభ్యర్థులు పరీక్షలకు వెళ్లే ముందు వారిని పూర్తిగా తనిఖీ చేసి వారి వద్ద ఉన్నా మొబైల్స్, ఎలక్ట్రానిక్ వస్తువులను ప్రత్యేక కౌంటర్‌లో ఉంచి, అభ్యర్థులను పరీక్షకు అనుమతించడం జరిగిందని అన్నారు. కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్ల నడుమ పరీక్షలు నిర్వహిస్తునమని పేర్కొన్నారు. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాలలో అనుమానిత వ్యక్తులపై నిఘా పెట్టామని, విద్యాశాఖ నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా వ్యవహరిస్తే వారిపై కఠినచర్యలు తప్పవన్నారు. పరీక్ష జరిగే సమయంలో పరీక్షా కేంద్రాల దగ్గరలో జిరాక్స్ సెంటర్లు, ప్రింటింగ్ సెంటర్లు, సెల్‌ఫోన్ షాపులు, ఎలక్ట్రానిక్స్ సంబంధపడిన షాప్స్ వంటివి మూసి వేయించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీలు వెంకట్రావు, కులశేఖర్, డీఎస్పీలు భాస్కర్ రెడ్డి, శరత్ రాజ్‌కుమార్, సురేంద్ర రెడ్డి, నరసప్ప, సిఐ శ్రీనివాసులు, సిబ్బంది పాల్గొన్నారు.

బాక్సింగ్‌లో జిల్లాకి రెండు పతకాలు

ప్రజాశక్తి- తిరుపతి సిటీ: బాక్సింగ్ రాష్ట్రస్థాయి పోటీలో జిల్లాకి రెండు పతకాలు దక్కాయి. తిరుపతి శ్రీనివాస స్పోర్ట్స్ కాంప్లెక్స్ ప్రాంగణంలో ఆదివారం జరిగిన కార్యక్రమంలో తిరుపతి జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షులు ఎలమంచిలి ప్రవీణ్ మాట్లాడుతూ విశాఖపట్నంలో ఈ నెల 11 నుంచి 14వ తేదీ వరకు జరిగిన బాక్సింగ్ రాష్ట్ర పోటీలలో తిరుపతికి ఎంజీఎం హై స్కూల్‌కి చెందిన వి.జోష్ణ 61కేజీ బాలికల విభాగంలో కాశ్య పథకం సాధించగా, 64 కేజీల బాలుర విభాగంలో గీతాంజలి హైస్కూల్‌కి చెందిన కే.నిరంజన్ సిల్వర్ మెడల్ సాధించడం అభినందనీయమని అన్నారు. రాబోయే రోజుల్లో మరిన్ని పతకాలు సాధించడం ఖాయమని అన్నారు. ఈ సందర్భంగా క్రీడాకారులు ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో ఒలంపిక్ అసోసియేషన్ కార్యదర్శి శ్రీధర్, తిరుపతి బాక్సింగ్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు ఎన్.హేమ్ కుమార్, కార్యదర్శి పి.కైలాష్, తిరుపతి డిఎస్‌డిఓ సయ్యద్ పాల్గొని, అభినందనలు తెలిపారు.

ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ..

ఉచిత వైద్యశిబిరం

ప్రజాశక్తి- క్యాంపస్: ఆరోగ్యకరమైన పళ్ళు, చెవి ముక్కు, గొంతు ఆరోగ్యకరమైన శరీరాన్ని ప్రతిబింబిస్తుందని, ఇవి మన రోజువారీ కార్యకలాపాలను గణనీయంగా ప్రభావితం చేస్తాయని శ్రీక్యూర్ హాస్పిటల్ పెడోడెంటిస్ట్ డాక్టర్ హారిక ఈఎన్‌టీ స్పెషలిస్ట్ డాక్టర్ వెంకట మునిరెడ్డి తెలిపారు. కుంట్రపాకంలో ఎన్ఎస్ఎస్ యూనిట్-3 డాక్టర నీరజ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రత్యేక సేవాశిబిరంలో భాగంగా ఏర్పాటు చేసిన ఉచిత వైద్యశిబిరంలో వారు పాల్గొని దంత, చెవి, ముక్కు, గొంతు సంబంధిత వైద్యపరీక్షలు నిర్వహించి ఉచితంగా మందుల పంపిణీ చేశారు. మానవ అవయవాలలో దంతాలు ప్రాముఖ్యమైనవని, మనం తీసుకునే ఆహారం ద్వారానే ఆరోగ్యం మరింత మెరుగు చెందుతుందని, దంతాలు దానికి ముఖ్య భూమిక పోషిస్తున్నాయని అన్నారు. ప్రతి ఒక్కరు ఈ విషయాన్ని గుర్తించి, ప్రాథమిక స్థాయిలోనే వైద్యులను సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమం లో ప్రోగ్రాం అధికారిని డా.నీరజ, వాలంటీర్లు పాల్గొన్నారు.

వ్యవసాయ ఉత్పత్తుల సాగు పై అవగాహన

ప్రజాశక్తి- క్యాంపస్: శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయం ఎన్ఎస్ఎస్ యూనిట్ -9 ఈనెల 13 నుంచి 19వ తేదీ వరకు నిర్వహిస్తున్న ప్రత్యేక శిబిరంలో ఆదివారం స్వయం ఉపాధికి ఉపయోగపడే వ్యవసాయ ఉత్పత్తులసాగు పైన అవగాహన కల్పించారు. ఇందులో భాగంగా కుమారి గీతిక, ఎన్ఎస్ఎస్ వాలంటీర్, పుట్టగొడుగుల పెంపక పద్ధతిని గ్రామప్రజలకు వివరించింది. ప్రోగ్రాం ఆఫీసర్ బి.కిషోరి వ్యవసాయదారుడు అయ్యప్ప నాయుడు పట్టుపురుగుల పెంపకం, తేనెటీగల పెంపకంపైన అవగాహన కల్పించారు. వాలంటీర్లు, వ్యవసాయ రైతులు, ప్రజలు పాల్గొన్నారు.

నియమావళిని పటిష్టంగా అమలు చేయాలి..

రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేశ్ కుమార్ మీనా

వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా అధికారులు

ప్రజాశక్తి- తిరుపతి టౌన్: ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లోకి వచ్చిన నేపథ్యంలో ప్రభుత్వ కార్యాలయాలు, బహిరంగ స్థలాల్లో రాజకీయ ప్రకటనలతో ఉన్న హోర్డింగ్‌లను, పోస్టర్లు, కటౌట్లను తక్షణమే తొలగించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా అన్ని జిల్లాల ఎన్నికల అధికారులను ఆదేశించారు. ఎన్నికల షెడ్యూలు ప్రకటించిన వెంటనే రాష్ట్రవ్యాప్తంగా అమల్లోకి వచ్చిన ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పటిష్టంగా అమలుపర్చేందుకు జిల్లా ఎన్నికల అధికారులు తీసుకుంటున్న చర్యలను ఆదివారం రాష్ట్ర సచివాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సీఈఓ సమీక్షించగా తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ, సీఈఓ కార్యాలయం నుండి హాజరై జిల్లాలో సార్వత్రిక ఎన్నికల సన్నద్ధతపై, జిల్లాలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలుపై తీసుకుంటున్న చర్యలను వివరించారు. ఈ సందర్భంగా సిఈఓ మాట్లాడుతూ ఎన్నికల ప్రవర్తనా నియమావళి ప్రకారం ఎన్నికల షెడ్యూలు ప్రకటించినప్పటి నుండి 24 గంటల్లో ప్రభుత్వ కార్యాలయాలు, బహిరంగ స్థలాల్లోను, 48 గంటల్లో ప్రైవేటు వ్యక్తుల స్థలాల్లోనూ అనుమతి లేకుండా ఉన్న రాజకీయ ప్రకటనలను తొలగించాల్సి ఉందన్నారు. ఫ్లయింగ్ స్క్వాడ్లు క్షేత్రస్థాయిలో విస్తృతంగా పర్యటిస్తూ ఈ నియమ నిబంధనలను పటిష్టంగా అమలు పర్చేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. సి-విజిల్లో అందే ఫిర్యాదులపై 100 నిమిషాల్లోపు, ఎన్నికల సంఘం నుండి అందే ఫిర్యాదులపై అదే రోజున చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

ఎన్నికల కోడ్ పక్కాగా పాటించాలి : కమిషనర్

ఎన్నికల నియమావళి గురించి సిబ్బందికి ఆదేశిస్తున్న కమిషనర్ అదిత్ సింగ్

ప్రజాశక్తి- తిరుపతి టౌన్: ఎన్నికల నియమావళిని అందరూ అధికారులు, సిబ్బంది పక్కగా అమలు చేయాలని సంబంధిత తిరుపతి నియోజకవర్గ ఓటరు నమోదు అధికారి, నగరపాలక సంస్థ కమిషనర్ అదితి సింగ్ అధికారులను ఆదేశించారు. ఎన్నికల నియమావళి సందర్భంగా నగరంలోని తిమ్మినాయుడుపాళెం, జీవకోన, సంజయ్ గాంధీ కాలనీ, ఆటోనగర్, ఎస్‌టివి నగర్, తదితర ప్రాంతాల్లోని సచివాలయాల్లో ఎంసిసి నిబంధనల మేరకు చేసిన ఏర్పాట్లను ఆదివారం కమిషనర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరపాలక సంస్థ పరిధిలో సార్వత్రిక ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు అందరూ తప్పనిసరిగా తమ విధులు పక్కగా నిర్వహించాలని అన్నారు. మోడల్‌కోడ్ ఆఫ్ కండక్ట్, వ్యయ ఉల్లంఘలను ఇతర ఏమైనా ఉల్లంఘాలను నివేదించడానికి నిర్దేశించిన సి.విజిల్ యాప్ ద్వారా అందిన ఫిర్యాదుపై ఫిర్యాదు అందిన నిమిషములలో స్పందించాలని తెలిపారు. ఎన్నికల ప్రక్రియలో భాగంగా ఎన్నికల కమిషన్‌కు రోజువారీ ఇవ్వాల్సిన నివేదికలు సకాలంలో సంబంధిత అధికారులు, సిబ్బంది అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. బహిరంగ ప్రదేశాలు మరియు ప్రభుత్వ కార్యాలయాల్లో ఎన్నికలు కమిషన్ నిషేధించిన ఫోటోలు బ్యానర్లు వెంటనే తొలగించి సంబంధిత నివేదికను సమర్పించాలని ఆదేశించారు. ఈ విషయంలో ఎటువంటి నిర్లక్ష్యం వహించారని సిబ్బందిని ఆదేశించారు. ఈ తనిఖీల్లో అదనపు కమిషనర్ చరణ్‌తేజ్ రెడ్డి, ఎన్నికల సిబ్బంది, తదితరులు ఉన్నారు.

నేటి నుంచి 10వ తరగతి పరీక్షలు

ప్రజాశక్తి- రామచంద్రాపురం / చంద్రగిరి:

పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు సోమవారం నుండి పబ్లిక్ పరీక్షలు నిర్వహించనున్నట్లు ఎంఈఓ మార్కండేయ నాయుడు ఆదివారం తెలిపారు. రామచంద్రపురం మండలంలో 10వ తరగతి పబ్లిక్ పరీక్షలు రాసేందుకు ఐదు పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. ఈ ఐదు పరీక్ష కేంద్రాలలో 467 మంది విద్యార్థులు పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు హాజరుకానునట్లు ఆయన తెలిపారు.

చంద్రగిరి మండలంలో 7 పరీక్షాకేంద్రాలలో 1165 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నట్లు మండల విద్యాశాఖ అధికారిణి లలిత కుమారి తెలిపారు. ఈపరీక్షలు ఉదయం 9.30 నుంచి 12.30గంటల వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల్లో అన్ని ఏర్పాటు పూర్తి అయ్యాయని తెలిపారు.

పెళ్లకూరు: మండలంలో సోమవారం నుంచి 10వ తరగతి పరీక్షలు నిర్వహించనున్నట్లు ఎంఈఓ శంకరయ్య తెలిపారు. మండలంలో 193మంది విద్యార్థులు రెండు పరీక్షా కేంద్రాల్లో పరీక్షలు నిర్వహించనున్నారు. పరీక్షాకేంద్రాల వద్ద పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.

నాయుడుపేట: మండలానికి సంబంధించిన 1675 మంది పదవ తరగతి విద్యార్థులకు ఆరు పరీక్షా కేంద్రాల్లో పరీక్షలు నిర్వహించనున్నారు.

వికసిత్ భారత్- 2047పై దిశానిర్దేశం

ప్రజాశక్తి- క్యాంపస్: జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం ఆదివారం యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ సెక్రటరీ ప్రొఫెసర్ మనీష్ ఆర్.జోషి విచ్చేసి వికసిత భారత్ -2047 ఇంట్రాక్షన్ విత్ యూత్ అండ్ మోటివేషన్ అనే కార్యక్రమం పైన ఆయన విద్యార్థుల్లో వికసిత భారత్ అనే అంశం అవగాహన కల్పించడం జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ 2047వ సంవత్సరానికి భారతదేశం ఏవిధంగా వికాసం చెందాలి..? దానికి ప్రత్యేకించి యంగ్ మైండ్స్ ఎవరైతే ఉన్నారో వారి సూచనలు, సలహాలు తెలియజేస్తూ భారతదేశాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడపడానికి అందరూ కృషిచేయాలని తెలియజేశారు. భారతదేశ యువత చక్కగా చదువుకుని భారతదేశ వికాసం కొరకు, దేశ సంస్కృతి సంరక్షణ కొరకు నడుం బిగించి ముందుకు వెళ్లాలని తెలిపారు. విసి ప్రొఫెసర్ జిఎస్‌ఆర్ కృష్ణమూర్తి యువత ద్వారానే భారతదేశం వికాసం జరుగుతుందని చెప్పి వివరించారు. యుజిసి డిప్యూటీ సెక్రటరీ డాక్టర్ శాలిని, ఇన్చార్జి రిజిస్ట్రార్ ప్రొపెసర్ ఆర్‌జె.రమాశ్రీ, ప్రోక్టర్ ప్రొపెసర్ సత్యనారాయణాచార్య, కంప్యూటర్ సైన్స్ విభాగం అధ్యక్షులు ప్రొపెసర్ చంద్రశేఖరం, అధ్యాపకులు, రీసెర్చ్ స్కాలర్స్, విద్యార్థులు పాల్గొన్నారు.

కోటలో ప్లెక్సీలు, బ్యానర్ల తొలగింపు

ప్రజాశక్తి -కోట: ఎన్నికల షెడ్యూల్ విడుదల కావడంతో రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఎన్నికల కోడ్ ప్రకారంలో భాగంగా కోట మండలంలోని స్థానిక తహశీల్దార్ నాగరాజరావు, ఎంపీడీవో శంకరయ్య, పంచాయతీ సెక్రటరీ కిరణ్‌కుమార్ ఆధ్వర్యంలో ప్రతి చోటా ఫ్లెక్సీలు, బ్యానర్లు ఉండకూడదనే ఉద్దేశంతో ఇతర పార్టీల ఫ్లెక్సీలను తొలగించడం ప్రారంభించారు. మండల పరిధిలోని పలు సచివాలయ కేంద్రాల్లో పార్టీల నాయకుల ఫోటోలను తొలగించడం జరిగింది. అదేవిధంగా పలు విగ్రహాలకు ముసుగులు వేయడం, గోడలపై ఉన్న రాజకీయ నాయకుల ఫ్లెక్సీలను తొలగించారు. ఈ నేపథ్యంలో కోటక్రాస్ రోడ్డులోని వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి, విద్యానగర్‌లోని పలుచోట్ల ఉన్న విగ్రహాలకు ముసుగులు ధరించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ నాగరాజ రావు, ఎంపీడీవో శంకరయ్యలు మాట్లాడుతూ ఎన్నికల కోడ్ రావడంతో రోడ్లపై, పలుచోట్ల రాజకీయ నాయకుల ఫోటోలు, ఫ్లెక్సీలును తొలగించే ప్రక్రియలో ఉన్నామన్నారు. ఎన్నికల నిబంధనల ప్రకారం విధివిధానాల్లో తప్పకుండా చర్యలు తీసుకునే పరిస్థితి ఉంటుందన్నారు.

సత్యవేడు అభ్యర్థిపై పునరాలోచన చేయాలి: వరలక్ష్మీ

ప్రజాశక్తి-కేవీబీ పురం: సత్యవేడు ఎమ్మెల్యే అభ్యర్థి విషయంలో చంద్రబాబు పునరాలోచన చేయాలని కేవీబీపురం మండల మహిళా అధ్యక్షురాలు వరలక్ష్మీ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ధర్నా కార్యక్రమాన్ని చేపట్టారు. ఆమె మీడియా సమావేశంలో మాట్లాడారు. ఎన్నో ఏళ్లుగా టీడీపీని నమ్ముకొని ఉన్న నాయకులను విస్మరించి, పార్టీ కార్యకర్తలు, నాయకులను వేధించిన వైసీపీ నుంచి వచ్చిన ఎమ్మెల్యేకి మళ్లీ టీడీపీలో సీటు కేటాయించడం తగదన్నారు. మరో సారి చంద్రబాబు సత్యవేడు విషయంలో ఆలోచన చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు చిరంజీవి, బాలయ్య, టీడీపీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

ఉత్తమ ఫలితాలే లక్ష్యం

ప్రజాశక్తి-కోట: పదో తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించడబే లక్ష్యమని బీసీ బాలుర హాస్టల్ వార్డెన్ గజేంద్ర అన్నారు. ఆదివారం కోట మండలంలోని శ్రీ కోటమ్మ తల్లి దేవస్థానంలో విద్యార్థులతో కలిసి పూజలు చేశారు.

అన్నదానం

అన్నదానం చేస్తున్న శ్యామ్ యాదవ్

ప్రజాశక్తి-గూడూరు టౌన్: పట్టణ పరిధిలోని అడివయ్యకాలనీలో గల గాడ్ గ్రేస్ సొసైటీ వృద్ధాశ్రమంలో ఆదివారం శ్రీ కృష్ణ సేవా సమితి అధ్యక్షుడు మయూరి శ్యామ్ యాదవ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు సేవా దృక్పధాన్ని అలవరచుకోవాలన్నారు. యువత సేవా కార్యక్రమాలు వైపు దృష్టి సారించాలన్నారు. కార్యక్రమంలో రవీంద్రబాబు, ఆశ్రమనిర్వాహకులు బాషాజాన్ పాల్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత

ఆర్థిక సాయం అందజేస్తున్న దాత

ప్రజాశక్తి-యర్రావారిపాళ్యం: మండలంలోని యల్లమంద పంచాయతీ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు దాత చెంగల్‌రెడ్డి విద్యా సామగ్రి, ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఆదివారం పాఠశాలలో ఫేర్వెల్‌డే కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో గుట్టకిందపల్లికి చెందిన బాడేపల్లి చెంగల్‌రెడ్డి విద్యార్థులకు విద్యా సామగ్రితో పాటుగా చదువులో ప్రతిభ చూపుతున్న విద్యార్థికి రూ.10వేల ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా దాత మాట్లాడుతూ తాను చదువుకున్న పాఠశాలలో తన వంతు సాయంగా సాయం చేస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ కరుణాకర్‌రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా సైని స్కూల్ వార్షికోత్సవం

సైని స్కూల్ వార్షికోత్సవ వేడుకలు

ప్రజాశక్తి-తిరుపతి సిటీ: సైని ప్రైమరీ స్కూల్ 11వ వార్షికోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. స్థానిక మహతి ఆడిటోరియంలో ఆదివారం జరిగిన కార్యక్రమానికి డాక్టర్ శిరీష, జల్లి మధుసూదన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వారు మాట్లాడుతూ పిల్లలకు విద్యతో పాటు విలువలు కూడా చాలా అవసరం అన్నారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో సాంకేతిక పరిజ్ఞానం అవసరమే, సాంకేతిక అనేది కొత్తదనానికి అవసరమే, కానీ సాంకేతిక ముసుగులో విలువలను మర్చిపోకూడదన్నారు. పిల్లలకు విద్య విజ్ఞానంతో పాటు విలువలు కూడా అవసరమేనన్నారు. కార్యక్రమంలో ఆ స్కూల్ కరెస్పాండెంట్ గోపాల్ కృష్ణ, ఉషారాణి, హర్షని, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

కూరగాయలు, గుడ్లు పంపిణీ

కూరగాయలు పంపిణీ చేస్తున్న దాతలు

ప్రజాశక్తి-గూడూరుటౌన్: గూడూరు జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో పట్టణంలోని విశ్రాంత ఉద్యోగుల భవనంలో ఆదివారం ఒగ్గు భాస్కర్ దాతృత్వంతో 20మంది దివ్యాంగులకు కూరగాయలు, గుడ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జేవివి అధ్యక్షులు వేగూరు రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ ప్రతినెలా 3వ ఆదివారం దివ్యాంగులకు కూరగాయలు, గుడ్లు అందజేస్తున్నట్లు తెలిపారు. దాతగా వ్యవహరించిన ఒగ్గు భాస్కర్‌కి కృతజ్ఞతలు చెప్పారు. కార్యక్రమంలో చెంచునారాయణ, నాగరాజు, పురుషోత్తమరావు, అశోక్, విష్ణు, జగదీష్, మధు, సుబ్రహ్మణ్యం, శ్రీనివాసాచారి, సురేష్, మురళీసింగ్, రెడ్ సంస్థ సుధీర్, తదితరులు పాల్గొన్నారు.

కోర్టు ఉత్తర్వులు దిక్కరించిన చర్యలు తీసుకోండి: కార్తీక్

మాట్లాడుతున్న ఓంకార్తికేయన్

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): తిరుపతి అర్బన్ మండలం మంగళం గ్రామ లెక్క దాఖలా సర్వే నంబర్ 76పై రాష్ట్ర హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులను దిక్కరించి అక్రమ నిర్మాణాలు చేపట్టిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని పోలీసు శాఖకు మిట్టగాంధీపురంకు చెందిన ఓంకార్తికేయన్ విజ్ఞప్తి చేశారు. ఆదివారం తిరుపతి ప్రెస్‌క్లబ్‌లో ఆయన మాట్లాడుతూ సర్వే నెంబర్ 76లో తన నానమ్మ తత్తమంచి పద్మావతమ్మకు సర్వే.నెం. 17/11(ఎ)/1981 ద్వారా 1982లో సెటిల్మెంట్ పట్టా మంజూరు చేశారన్నారు. మంజూరైన సెటిల్మెంట్ పట్టాపై, ప్రభుత్వంకు, తమకు 42ఏళ్ల పాటు కోర్టులో సెటిల్మెంట్ రాజ్యం జరిగి 2022 ఆగస్టు ఒకటో తేదీన సెటిల్మెంట్ పట్టాగా నిర్ధారించబడిందన్నారు. అయితే ఈ నెల 15వ తేదీ కొందరు మీడియా వ్యక్తిగా చెప్పబడే కల్లూరు హేమాద్రి, మంగళం అంబేద్కర్ కాలనీకి చెందిన నిర్మల, దామినేడుకు చెందిన నగీమా, జయంతిలు తమను ఎస్సీలుగా పేర్కొంటూ దౌర్జన్యంగా తమ ఆధీనంలో ఉన్న స్థలంలో గది నిర్మాణం చేశారన్నారు. దీనిపై పోలీసులకు ఫిర్యాదు చేశామని, పోలీసులు ఎదుట వారు ఇటువంటి డాక్యుమెంటు చూపలేదన్నారు. అక్రమంగా ప్రవేశించిన సదరు వ్యక్తులపై పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నానన్నారు. ఇవి విలేకరుల సమావేశంలో విజయ్, సురేష్ పాల్గొన్నారు.

బిజెపి, టిడిపి, జనసేన కూటమిని ఓడిస్తాం..

- ముస్లిం మైనార్టీ నేతలు

ప్రజాశక్తి-తిరుపతి టౌన్: ముస్లింల అభివృద్ధికి బిజెపి, టిడిపి, జనసేన పార్టీలు ఏమి చేయలేదని రానున్న ఎన్నికల్లో ఆ కూటమిని ముస్లిం మైనార్టీలు ఓడించి వైసీపీని ఆదరించాలని ముఖ్యఅతిథి షఫీ అహ్మద్ ఖాదిరి తెలిపారు. ఆదివారం స్థానిక తిరుపతిలోని అబుబకర్ షాది మహల్‌లో తిరుపతి జిల్లా వైసీపీ మైనారిటీ విభాగ ఆత్మీయ సమావేశం నిర్వహిఒచినారు. రాబోయే ఎన్నికల్లో వైసీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి జిల్లా వైసీపీ 7 ఎమ్మెల్యే 1 ఎంపీ సీట్లును గెలిపించి కానుకగా ఇచ్చేందుకు సహకారం ఉంటుందని వారు తెలిపారు. ముస్లింలకు పదవులు రావాడానికి కారకులైన రాష్ట్ర అధ్యక్షులు విక్టరీ ఖాదర్ బాషాకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు షేక్ గఫూర్, షేక్ ఖాదర్ బాషా, మొహిఉద్దిన్, రఫీ హిందుస్తానీ, షేక్ యసదని, షేక్ మొహమ్మద్ రసూల్ , షర్మిల పాల్గొన్నారు.

ప్రజల ఆర్థికాభివృద్ధికి బ్యాంకులు సహకరిస్తాయి-రమణ

బ్యాంకు మేనేజరు రమణ

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): ప్రజల జీవన ప్రమాణాలు మెరుగు పడటానికి, తక్కువ వడ్డీలతో ప్రామాణిక రుణాలను అందించి ఆర్థిక పురోగతికి బ్యాంకులు ఎంతగానో సహకరిస్తాయని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మంగళం బ్రాంచ్ మేనేజర్ కెవి.రమణ పేర్కొన్నారు. మంగళం ప్రాంతంలో స్థానిక ప్రజలకు, చిరు వ్యాపారులకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మంగళం బ్రాంచి ద్వారా ఎటువంటి సేవలు అందిస్తున్నారు అన్న విషయమై ప్రజాశక్తి కథనం.. ఒకప్పుడు మంగళం ప్రాంతంలో బ్యాంకింగ్ సేవలు లేక ప్రజలు తిరుపతి పట్టణానికి వెళ్లాల్సి వచ్చేది. ప్రస్తుతం మంగళం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్లో 11,500 మంది ఖాతాదారులు ఉన్నారని కె.వి రమణ తెలిపారు. మంగళం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్ ద్వారా బంగారు రుణాలు అందిస్తున్నామన్నారు. అందులో వ్యవసాయానికైతే 8.90, వ్యక్తిగత రుణాలకు అయితే 9.25 శాతం వడ్డీలు వర్తిస్తాయన్నారు. బంగారు రుణాలపై 25 లక్షల రూపాయల వరకు ఈ వడ్డీ రేట్లు వర్తింప చేస్తామన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన, ప్రధానమంత్రి జీవనజ్యోతి యోజన, ప్రధానమంత్రి అటల్ పెన్షన్ యోజన, సుకన్య సమృద్ధి యోజన, పీఎం స్వానిధి వంటి పథకాల ద్వారా మంగళం స్థానిక ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. స్థానికంగా చిన్నపాటి వ్యాపారాలు చేసుకునే వారికి పీఎం స్వానిధి, జగనన్న తోడు ద్వారా 655 మంది ఖాతాదారులకు దాదాపు 33 లక్షల రూపాయలు రుణాలు ఇవ్వడం జరిగిందన్నారు. ముద్ర లోన్లు ద్వారా దాదాపు 5 కోట్ల రూపాయలు ఇచ్చామన్నారు. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మంగళం బ్రాంచ్లో ఫిక్స్ డిపాజిట్లు ఏడు రోజుల నుండి పది సంవత్సరాల వరకు నగదు వేసుకునే విధంగా స్కీములు అందుబాటులో ఉన్నాయన్నారు. 399 రోజులు స్కీం ద్వారా వడ్డీ రేటు 7.25, సీనియర్ సిటిజనులకు 7.75 వడ్డీ రేటు వచ్చే విధంగా ప్రత్యేక స్కీము ఉందన్నారు. 2023-24 ఆర్థిక సంవత్సరానికి గాను మం గళం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్ ద్వారా 248 స్వయం సహాయక సంఘాలకు దాదాపు 25 కోట్ల రూపాయల రుణాలు మం జూరు చేశామన్నారు. ఇవే కాకుండా వాహన రుణాలు, గృహ రుణాలు మంజూరు చేస్తున్నామన్నారు. మంగళంలోని స్థానిక ప్రజలకు యూని యన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్ ద్వారా ఉత్తమ సేవలు అంది స్తున్నామని, ప్రజలు ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

వైసీపీలో చేరిక

ప్రజాశక్తి-రామచంద్రాపురం:

మండలంలోని నెన్నూరు పంచాయతీ ఐఎవై కాలనీకి చెందిన 10మంది యువకులు ఆదివారం వైసీపీలో చేరారు. ఎమ్మెల్యే చెవిరెడ్డి నివాసం వద్ద వీరికి తుడా ఛైర్మన్ మోహిత్‌రెడ్డి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా యువకులు మోహిత్‌రెడ్డిని సత్కరించారు. కార్యక్రమంలో నాయకులు గిరిధర్ రెడ్డి, రాజేంద్ర, దినేష్, మురళి తదితరులు పాల్గొన్నారు.

బిఆర్ఎస్‌కు ఆర్కాట్ కృష్ణప్రసాద్ రాజీనామా

ప్రజాశక్తి-తిరుపతి టౌన్: ఏపీ బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు బిఆర్ఎస్ రాష్ట్రనాయకులు ఆర్కాట్ కృష్ణప్రసాద్ తెలిపారు. ప్రత్యేక హోదా, విశాఖ ఉక్కు, కాపులకు న్యాయం చేస్తారనే ఉద్దేశంతో ఆ పార్టీల చేరడం జరిగిందని, అటువంటిది తెలంగాణ ఎన్నికలలో బిఆర్ఎస్ ఓడిపోవడంతో ఏపీ బిఆర్ఎస్ పార్టీ శ్రేణులన్నీ పట్టించుకోకపోవడంతో నిరాశ చెంది ఆ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు. భవిష్యత్ కార్యాచరణను త్వరలో తెలియజేస్తున్నట్లు తెలిపారు.

అక్రమ మద్యం స్వాధీనం

- ఇద్దరి అరెస్ట్

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): అక్రమంగా మద్యం కలిగి ఉన్న ఇద్దరిని అరెస్ట్ చేసినట్లు సెబ్ సీఐ సీహెచ్ సుబ్బారెడ్డి తెలిపారు. ఆదివారం ఆయన వివరాలను వెల్లడించారు. నగర పరిధిలోని చింతలచేను వద్ద తనిఖీలు చేస్తుండగా వినోద్, కుమార్‌రాజు అనే వ్యక్తుల వద్ద పాండిచ్చేరి మద్యం ఉన్నట్లు గుర్తించామన్నారు. వారిని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి రిమాండ్‌కు పంపినట్లు చెప్పారు. ఈ దాడుల్లో ఎస్ఐ స్వామినాథన్, సిబ్బంది రామచంద్ర, వినోద్, చిరంజీవి, శివ తదితరులు పాల్గొన్నారు.

పార్వతికి డాక్టరేట్ ప్రదానం

ప్రజాశక్తి-క్యాంపస్:

ఎస్వీయూలోని ఆంగ్ల విభాగం పరిశోధన విద్యార్థి పార్వతి డాక్టర్ ప్రదానం చేసినట్లు పరీక్షల నియంత్రణ అధికారి మూడే దామ్లా నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. అదే విభాగానికి చెందిన విశ్రాంత అధ్యాపకుల ఆచార్య కుసుమ హరనాథ్ పర్యవేక్షణలో "ఎ కంపారిటివ్ స్టడీ ఆఫ్ ది సెల క్టడ్ షార్ట్ ఫిక్షన్ ఆఫ్ ఆర్.కె.నారాయణ్ అండ్ విలియమ్ ఫాక్ నర్" అనే అంశంపై సిద్ధాంత గ్రంధాన్ని సమర్పించినట్లు వెల్లడించారు. పార్వతి అనేక పరిశోధనా పత్రాలను జాతీయ, అంతర్జాతీయ జర్నల్స్ ప్రచురించీడమే కాకుండా, అనేక జాతీయ, అంతర్జాతీయ సదస్సుల్లో పాల్గొని, వివిధ అంశాలపై పరిశోధనా పత్రాలను సమర్పించినట్లు చెప్పారు. పార్వతి తన సిద్ధాంత గ్రంథంలో ఆర్కె.నారాయణ్ కథల్లోని దక్షిణ భారత దేశ జనజీవన విధానాన్ని, విలియమ్ పాక్ నర్ కథల్లోని దక్షిణ అమెరికా దేశ జనజీవన విధానాన్ని వివిధ అంశాల ద్వారా వివరించి, వారి కథల్లోని సారూప్యతను, వారు వ్యక్తపరిచిన భి న్నా భి ప్రా య ా ల ను నిరూపించారు. పార్వతి ప్రస్తుతం ఇంగ్లీష్ అసిస్టెంట్ ప్రొఫెసరుగా, డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఇంగ్లీష్ అండ్ ఫారిన్ లాంగ్వేజెస్, మదనపల్లి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ మదనపల్లి నందు పనిచేస్తున్నారు.

సర్వమత సమ్మేళనం "రాజకీయం": నేదురుమల్లి

ప్రజాశక్తి-వెంకటగిరి రూరల్:

సర్వమత సమ్మేళనం రాజకీయం అని నేదురుమల్లి రాంకుమార్‌రెడ్డి అన్నారు. శనివారం ఆయనను అభ్యర్థిగా ప్రకటించడంతో సంబరాలు నిర్వహించారు. ఆదివారం సర్వమత ప్రార్థనలు చేయించారు. మొదటిగా అనాథ ఆశ్రమంలో వెంకటగిరి గ్రామశక్తి శ్రీ శ్రీ పోలేరమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు అనంతరం కాసిపేటలోని క్యాథలిక్ చర్చి నందు, జమియ మసీదు నందు ప్రత్యేక ప్రార్థనలలో పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ గత సంవత్సరం కాలంగా నియోజకవర్గ సమన్వయకర్తగా ఉంటూ పార్టీ బలోపేతానికి కృషి చేసి ప్రజా సమస్యలను తెలుసుకున్న తరువాత మాది నాయకుడు జగన్మోహన్‌రెడ్డి ఎమ్మెల్యే అభ్యర్థిగా నన్ను ప్రకటించడంతో ఈ నియోజకవర్గ ప్రజలందరూ నన్ను ఆశీర్వదించి గెలిపించి మీకు సేవ చేసే భాగ్యాన్ని కలిగించమని ప్రజలను కోరారు. కార్యక్రమంలో నాయకులు ఢిల్లీ బాబు, బాలయ్య, హరికృష్ణ, శ్రీనివాసరెడ్డి, కోటేశ్వరరావు, సురేష్, ప్రసాద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ బహుజన సంఘం ఏర్పాటు

ప్రజాశక్తి-పుత్తూరుటౌన్:

వడమాలపేట మండలంలో నూతనంగా అంబేద్కర్ బహుజన సంఘం ఏర్పాటైంది. ఆదివారం వడమాలపేటలో ఆత్మీయ సభ ఏర్పాటు చేశారు. ముందుగా మండల కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన రిటైర్డ్ ఎస్పీ చిన్నస్వామి పాల్గొన్నారు. అనంతరం సంఘం ఏర్పాటు చేశారు. అధ్యక్షులుగా హేమావతి, ఉపాధ్యక్షులుగా మాతయ్య, కార్యదర్శిగా మంజునాథ్, జాయింట్ సెక్రెటరీ ప్రవీణ్, కోశాధికారి వెంకటేష్, ఆదెయ్య, ఉప కోశాధికారి లోకనాథం చక్రవర్తి, సోషల్ మీడియా కోఆర్డినేటర్ మునిశేఖర్, ఆర్గనైజింగ్ సెక్రటరీ రాజయ్య, ముని తేజలను కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో నాయకులు దాము, నితిన్, కళావతి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మల్లాలమ్మ జాతర

ప్రజాశక్తి-పుత్తూరు టౌన్: పట్టణంలోని స్థానిక మున్సిపాలిటీ గేట్ పుత్తూరు చాకలి పేట వీధి, గాంధీనగర్, మేదర సంఘం ఆధ్వర్యంలో మల్లాలమ్మ జాతరను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగ అమ్మవారిని టీడీపీ నగరి ఎమ్మెల్యే అభ్యర్థి గాలి భానుప్రకాష్ దర్శించుకున్నారు. కార్యక్రమంలో నాయకులు గణేష్, జీవరత్నంనాయుడు, షణ్ముగంరెడ్డి, కరుణయాదవ్, ఈశ్వర యాదవ్, బాబు నాయుడు, దేవానంద నాయుడు తదితరులు పాల్గొన్నారు.

చిత్రాల ద్వారానే సంస్కృతి, సాంప్రదాయాలను తెలుసుకోవచ్చు: విష్ణు

ప్రజాశక్తి-రామచంద్రాపురం(చంద్రగిరి): చిత్రాల ద్వారానే భారతీయ సంస్కృతి, సాంప్రదాయాలు, జీవన విధానాలను భావితరాలకు అందించవచ్చని మంచు విష్ణు అన్నారు. ఆదివారం ఏ రంగంపేటలోని మోహన్ బాబు విశ్వవిద్యాలయంలో విష్ణు ఆర్ట్స్ ఫౌండేషన్ 11వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి మంచు మోహన్ బాబు ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంచు విష్ణు మాట్లాడుతూ చిత్రాల ద్వారానే మన పూర్వీకుల జీవనశైలిని తెలుసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో దేశవ్యాప్తంగా ప్రసిద్ధి చెందిన చిత్రకారులు పాల్గొన్నారు. మార్చి 19న మోహన్ బాబు జన్మదినం సందర్భంగా దేశవ్యాప్తంగా ఉన్న ప్రముఖ చిత్ర కళాకారులను సన్మానించడం జరుగుతుందని మంచు విష్ణు తెలిపారు. మోహన్‌బాబు యూనివర్సిటీలోని విద్యార్థులకు చిత్ర కళాకారులు గీసిన చిత్రాల ద్వారా మన పూర్వీకుల జీవన శైలిని తెలుసుకోగలుగుతున్నామని అలాగే మన భవిష్యత్తు తరాలకు కూడా ఈ చిత్రాలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. అనంతరం మోహన్ బాబు మాట్లాడుతూ శ్రీ విద్యానికేతన్ విద్యాసంస్థలు 31 సంవత్సరాలలో మోహన్ బాబు యూనివర్సిటీగా ఎదగడానికి ప్రతి ఒక్కరి సమిష్టి కృషి కారణమని తెలిపారు. అతి త్వరలోనే భారతదేశంలోనే అతి గొప్ప కళాశాలగా మోహన్ బాబు యూనివర్సిటీ పేరు పొందుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. మోహన్ బాబు విశ్వవిద్యాలయంలో త్వరలో ఆర్ట్స్ అండ్ పెయింటింగ్ కోర్సులను కూడా నెలకొల్పుతామని ఆయన తెలిపారు. రాజకీయాల గూర్చి విలేకరులు ప్రశ్నించగా ప్రశాంతమైన జీవితం గడుపుతున్నానని మాట దాటవేశారు.

క్రికెట్ పోటీల్లో విజేతలుగా మస్తాన్ జట్టు

ప్రజాశక్తి-తిరుపతి సిటీ: టిటిడి క్రీడా పోటీల్లో భాగంగా నిర్వహిస్తున్న క్రికెట్లో మస్తాన్ జట్టు విజేతగా నిలిచింది. స్థానిక తారకరామా స్టేడియంలో ఆదివారం జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో నిర్ణీత 15 ఓవర్లలో165/3 పరుగులు సాధించింది. అనంతరం బ్యాటింగ్ దిగిన ప్రత్యర్థి జట్టు 134/5 ఓటమి చెందింది. ఫైనల్ మ్యాచ్లో సెంచరీ సాధించిన కెప్టెన్ మస్తాన్‌కు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ దక్కింది.

వేసవి సెలవుల్లో పిల్లల పట్ల జాగ్రత్తలు అవసరం: డీఎస్పీ

డీఎస్పీ శ్రీనివాసరావు

ప్రజాశక్తి-పుత్తూరు టౌన్: వేసవి సెలవుల్లో తల్లి దండ్రులు తమ పిల్లల పట్ల జాగ్రత్త వహించాలని డీఎస్పీ శ్రీనివాసరావు తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ వేసవి సెలవుల్లో విద్యార్థులపై నిఘా ఉంచాలన్నారు. వ్యసనాలకు బానిసలు కాకుండా, ప్రమాదాలకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. చెరువులు, బావుల్లో ఈతకు వెళ్లి ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉన్న నేపథ్యంలో జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉందన్నారు. ఆ మేరకు పిల్లల పట్ల జాగ్రత్తలు వహిస్తూ వారిని గమనిస్తూ ఉండాలన్నారు.

బుచ్చినాయుడు కండ్రిగ: విద్యార్థులు వ్యసనాలకు బానిసలు కాకుండా ప్రమాదాలకు -కాకుండా జాగ్రత్తగా ఉండాలని ఎస్ఐ వెంకటనరసింహులు తెలిపారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ పలు సూచనలు చేశారు.

అనాధ శవానికి అంత్యక్రియలు

అంత్యక్రియలు నిర్వహిస్తున్న మెగాబ్రదర్స్ సేవాసమితి సభ్యులు

ప్రజాశక్తి-గూడూరు టౌన్:

వృద్ధాశ్రమంలో ఆశ్రయం పొందుతూ అనాధలుగా మృతి చెందిన వారి అంత్యక్రియలను నిర్వహించేందుకు మెగాబ్రదర్స్ సేవాసమితి సభ్యులు ఎప్పుడూ అందుబాటులో ఉంటారని సంస్థ వ్యవస్థాపకులు, జనసేన పార్టీ ఉమ్మడి నెల్లూరు జిల్లా ఉపాధ్యక్షులు తీగల చంద్రశేఖర్ తెలిపారు. వృద్ధాశ్రమంలో ఆశ్రయం పొందుతూ అనారోగ్యంతో మృతి చెందిన కృష్ణమూర్తి అనే 80సంవత్సరాల వయసు కలిగిన వృద్ధుని అంత్యక్రియలను ఆదివారం మెగాబ్రదర్స్ సేవాసమితి ఆధ్వర్యంలో నిర్వహించారు. వివరాల మేరకు తిరుపతి జిల్లా గూడూరు పట్టణంలోని ఓం శ్రీ సాయిరాం చారిటీస్ వృద్ధాశ్రమంలో సుమారు 80సంవత్సరాల వయసు గలిగిన కృష్ణమూర్తి అనే వృద్ధుడు అనారోగ్యంతో మృతి చెందడంతో వృద్ధాశ్రమ నిర్వాహకురాలు కళ్యాణి వృద్ధుని అంత్యక్రియలకు సహకరించమని మెగాబ్రదర్స్ సేవాసమితిని ఆశ్రయించారు. ఈ క్రమంలో మెగాబ్రదర్స్ సేవా సమితి సభ్యులు వృద్ధుడు కృష్ణమూర్తి అంత్యక్రియల కార్యక్రమాన్ని హిందూ సాంప్రదాయాలతో నిర్వహించారు. అనాధ శవాలకు దహన సంస్కారాలు చేస్తూ సమాజంలో మానవత్వం ఇంకా మిగిలేవుందని నిరూపిస్తున్న మెగాబ్రదర్స్ సేవాసమితి సభ్యులను పలువురు అభినందించారు. కార్యక్రమంలో మెగాబ్రదర్స్ సేవాసమితి ప్రతినిధులు ఓంకార్,సూర్య, మోహన్, శంకర్,సనత్, సాయి తదితరులు పాల్గొన్నారు.

ఎంజీఎం వైద్య శిబిరం విజయవంతం

శ్రీకాళహస్తిలో వైద్య శిబిరం

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: పట్టణంలోని దక్షిణ కైలాస నగర్‌లో ఆదివారం నిర్వహించిన ఎంజీఎం ఆసుపత్రి ఉచిత మెగా వైద్య శిబిరానికి విజయవంతమైంది. సుమారు 150మంది రోగులు శిబిరంలో ఉచిత పరీక్షలు పొందారు. వైద్యం అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఎంజీఎం ఆసుపత్రి ఆధ్వర్యంలో పేద ప్రజలకు ఉన్నత వైద్యం ఇళ్ల వద్దకే అందాలనే లక్ష్యంతో వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నామని ఎంజీఎం సంస్థల డైరెక్టర్ గుడ్లూరు మయూర్ తెలిపారు. డాక్టర్ వివేక్ చైతన్య, డాక్టర్ లక్ష్మి ప్రసన్న, డాక్టర్ ఉమామహేశ్వర్ రావు, డాక్టర్ అర్చన, డాక్టర్ పవన్, సిబ్బంది పాల్గొన్నారు.

తిరుపతిడెస్క్: పాకాల ప్లాటినం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో చెన్నయ్ శంకర నేత్రాలయ ఆసుపత్రి వైద్య బృందం, మిషన్ ఫర్ విజన్ ట్రస్ట్ సహాయ సహకారాలతో ఆదివారం ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించారు. శిబిరంలో 114మంది పరీక్షలు చేయించుకున్నారు. 24 మందిని చికిత్సకు ఎంపిక చేశారు. కార్యక్రమంలో పాకాల ప్లాటినం లయన్స్ క్లబ్ అధ్యక్షుడు మారసాని విజయబాబు, ఉపాధ్యక్షుడు కృష్ణమూర్తి నాయుడు, రామయ్య, లయన్ ప్రతినిధులు జయరామ నాయుడు, దొరస్వామి నాయుడు, జి. వి. ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

కుటుంబ వివాదాల్లోకి నన్ను లాగొద్దు: చైతన్య యాదవ్

మీడియాతో మాట్లాడుతున్న చైతన్య యాదవ్

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): ఒక కుటుంబంలో జరుగుతున్న ఆస్తి వివాదంకు తనను ఆపాదించి పత్రికల్లో వార్తలు రాయడం తగదని వైసీపీ నాయకుడు కృష్ణ చైతన్య యాదవ్ అన్నారు. ఆదివారం తిరుపతి ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడుతూ డబ్బులతో జరిగిన ఆస్తి అమ్మకంకు తనకు ఎటువంటి సంబంధం లేకపోయినా వార్తాపత్రికల్లో తానే వారిని బెదిరించి పంపివేసినట్టుగా రాశారని, వాస్తవానికి ఆ ఇంటి అమ్మకపు వ్యవహారానికి నాకు సంబంధించి ఎటువంటి సంబంధం లేదని, తన పేరు పెట్టి ఎలా ఆపాదించి రాశారని ప్రశ్నించారు. తిరుపతి శ్రీనివాసపురంలో కంకలపాటి శ్రీదేవి, ఆమె చిన్న కుమార్తె మధ్య కొంతకాలంగా ఆస్తి వివాదం జరుగుతోందని, ఈ క్రమంలో జరిగిన క్రయవిక్రయాలలో తన ప్రమేయం లేకపోయినా ఉందని చూపుతూ వార్తలు రాయడం మంచిది కాదని హెచ్చరించారు. ఉద్దేశపూర్వకంగా తనపై వార్తలు ప్రచురించిన పత్రికలపై పరువు నష్టం దావా వేస్తానని స్పష్టం చేశారు. సమావేశంలో మురళిరెడ్డి, ప్రదీప్, శేఖర్ నాయుడు పాల్గొన్నారు.

సుధీర్.. పొత్తు ధర్మం పాటించండి: వినుత

మీడియా సమావేశంలో మాట్లాడుతున్న వినుత

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జల సుధీర్ రెడ్డి పొత్తు ధర్మాన్ని పాటించాలనీ, టిడిపి శ్రేణులు కూడా పొత్తుకు లోబడి వ్యవహరించాలని జనసేన పార్టీ ఇన్‌ఛార్జ్ వినుత కోటా సూచించారు. ఆదివారం ఆమె మీడియాతో మాట్లాడారు. శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ఏడేళ్లుగా ప్రజా సమస్యలపై పోరాడుతున్నాననీ, అలాంటి తనకు టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి పొత్తుల్లో భాగంగా సీటు రాకపోవడం బాధించిందన్నారు. ఈ క్రమంలో ఓ టిడిపి కార్యకర్త జనసేన కార్యాలయం ముందు బాణాసంచా పేల్చి హేళన చేయడం మరింత బాధకు గురి చేసిందని వాపోయారు. అయితే పొత్తు అభ్యర్థిగా ఉన్న సుధీర్‌రెడ్డి నుంచి తమకు పరామర్శ ఫోన్ కాల్ వస్తుందని ఆశిస్తే ఆయన మరోలా మీడియా ముందు మాట్లాడుతూ తమ పైనే బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆయనతో పాటు టిడిపి శ్రేణులు కూడా పొత్తు ధర్మాన్ని పాటించి జన సైనికులను గౌరవించాలని సూచించారు. సీటు వచ్చినా, రాకపోయినా శ్రీకాళహస్తి నియోజకవర్గంలోనే ఉంటాననీ, ప్రజల కోసం అనునిత్యం పోరాడుతానని స్పష్టం చేశారు.

దేశద్రోహులని తిట్టిన నోటితోనే ప్రశంసలా..

- ఇదేక్కడి న్యాయం చంద్రబాబూ..?
- టీడీపీపై వైసీపీ యువనాయకులు సాయిప్రసాద్‌రెడ్డి ధ్వజం

ప్రజాశక్తి-కోట: ప్రధాని మోడీ దేశద్రోహి, ఎగతాళి చేసిన చంద్రబాబు ప్రస్తుతం ప్రశంసలు కురిపించడం సిగ్గుచేటని వైసీపీ యువనాయకులు చిల్లకూరు సాయిప్రసాద్‌రెడ్డి ఎద్దేవా చేశారు. ఆదివారం ఆయన నివాసంలో మాట్లాడుతూ మోడీ, చంద్రబాబు, పవన్‌కల్యాణ్‌లు ఎన్ని కుట్రలు పన్నినా విజయం వైఎస్ జగన్‌దేనన్నారు. ఇప్పటికైనా రాష్ట్రంలో ప్రజలందరూ క్షుణ్ణంగా ఆలోచించి మోసపోకుండా సక్రమంగా పరిపాలన చేసే నాయకుడిని ఎంచుకోవాలన్నారు. ప్రతి కుటుంబం సుఖ సంతోషాలతో జీవించాలంటే అధికారంలోకి వైసీపీ పార్టీని తీసుకురావాలన్నారు.

ఆర్థిక సాయం అందజేత

ప్రజాశక్తి-కోట: మండలంలోని గూడలి పంచాయతీ ప్రకాశం కాలనీకి చెందిన నారాయణకు దాతలు ఆర్థిక సాయం అందజేశారు. అనారోగ్యంతో బాధపడుతున్న నారాయణకు ప్రతి నెలా రూ.వెయ్యి ఇస్తానని దాత ఓరుగంటి ఫనేంద్రకుమార్, అల్లం రమణయ్య హామీ ఇచ్చారు.

విజయమే లక్ష్యం: హేమంత్ రాయల్


పులివర్తి నానిని సత్కరిస్తున్న హేమంత్ రాయల్

ప్రజాశక్తి-క్యాంపస్: చంద్రగిరి నియోజకవర్గంలో టీడీపీ విజయమే లక్ష్యంగా పనిచేయడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని టీఎన్ఎస్ఎఫ్ తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు కొట్టే హేమంత్‌రాయల్ అన్నారు. ఆదివారం చంద్రగిరి పార్టీ కార్యాలయంలో టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నానిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు త్యాగరాజు, సాయి, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

పాకాల: చంద్రగిరి ఎమ్మెల్యేగా టీడీపీ అభ్యర్థి పులివర్తి నానిని గెలిపించాలని నాని సోదరి ధనలక్ష్మీ ఓటర్లను అభ్యర్థించారు. ఆదివారం పాకాల మండలంలోని పెద్దరామాపురం పంచాయతీలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో టిడిపి, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.